# రసాయన శాస్త్రం అధ్యాపకురాలు అనితకు ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్

**తెలంగాణ వీణ, మేడ్చల్ జిల్లా 21 :**



రసాయన శాస్త్రం అధ్యాపకురాలు అనితకు ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్ ను ప్రకటించడం గర్వకారణమని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల జగద్గిరిగుట్ట( శామీర్పేట) ప్రిన్సిపాల్ డాక్టర్ ఇశ్రత్ అన్నారు. డాక్టరేట్ పొందిన అధ్యాపకురాలు అనిత ను కళాశాలలో శుక్రవారం ఉపాధ్యాయులు అభినందించి ఆత్మీయ సన్మానం చేశారు. అనిత 'ఇంప్యూరిటీ ప్రొఫైలింగ్ అండ్ స్టెబిలిటీ ఇండికేషన్ మెథడ్ డెవలప్మెంట్ అండ్ వాలిడేషన్ ఆఫ్ సెలెక్టెడ్ డ్రగ్స్ బై ఆర్పి - హెచ్ పి ఎల్ సి, యూ పి ఎల్ సి అంశం పైన ఉస్మానియా విశ్వవిద్యాలయం రసాయన శాస్త్రంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న శ్రీమతి సునీత మంజరి గారి పర్యవేక్షణలో పరిశోధన చేశారు. ఆమెకు డాక్టరేట్ రావడం పట్ల కళాశాల అధ్యాపకులు అభినందనలు తెలియజేసారు.



# మిత్రమా నువ్వు ఈలోకం లో లేవు అనే బాధను మరువలేక పోతున్నాం

## మిత్రుని కుటుంబనికి ఆర్థిక సహాయం అందించిన చిన్న నాటి మిత్రులు

**తెలంగాణ వీణా,చేగుంట**

మెదక్ జిల్లా చేగుంట మండల పరిధిలోని చందాయి పేట్ గ్రామానికి చెందిన ఎర్ర శ్రీనివాస్ మక్కారాజు పేట్ ప్రభుత్వ పాఠశాల లో (సి అర్ పి ) గా పని చేసే వాడు, గత కొన్ని రోజుల క్రితం బైక్ డికొని ఇద్దరు మృతి చెందిన సంఘటన లో తమ మిత్రుడు ఎర్ర శ్రీనివాస్ చనిపోయారు అనే విషయం తెలుసుకొని, 1999-2000 ఎస్ ఎస్ సి మిత్ర బృందం వారి సగృహం లోవారి కుటుం బన్ని పరమాశించి , ఫోటో కి దండ వెసి నివాళులు అర్పించారు, అనంతరం వారి తోచిన సాయం 20 వెల రూపాయలు నగదు ను వారి కుటుంబానికి ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమం లో శిలా బాలేష్, కుమార స్వామి గౌడ్, రమేష్, తుమ్మ మధు , తాలూకా ఎల్లయ్య,దుబాశి భాస్కర్,సూర్య ప్రకాష్ అచంపేట్ స్వామి,బాలమళ్ళ తదితరులు పాల్గొన్నారు.



# శాంతినగర్ ఆదర్శనగర్ లో సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించాలి

**తెలంగాణ వీణ/తార్నాక:**

తార్నాక మున్సిఫల్ డివిజన్ పరిధిలోని పలు బస్తీల్లో సమగ్ర కుటుంభసర్వే పూర్తి చేయలేదని సమసమాజ నిర్మాణ జాతిరత్నాల ఆశయాల సాధన సంఘం అధ్యక్షులు బండి మహేశ్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం శాంతినగర్లోని సంఘం కార్యాలయంలో సంఘం చైర్మెన్ మొట్ట బల్రాం. ఆదర్శనగర్ కాలనీ సెక్రటరీ వై.విజయ్కుమార్లతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ శాంతినగర్, ఆదర్శకాలనీ, అంబేద్కర్నగర్, ఆర్యనగర్ బస్తీలో సమగ్ర కుటుంభ కుల గణన సర్వే చేయలేదన్నారు. అధికారులెవరూ ఈ ప్రాంతాల్లో వివరాలు నమోదు చేయాలనీ పేర్కొన్నారు. కావునా రాష్ట్ర ప్రభుత్వం రెండవ విడత చేపట్టిన కుటుం సర్వేలో అయినా ఈ ప్రాంతాల్లో సమగ్రంగా చేయాలనీ సికింద్రాబాద్ డిప్యూటీ కమీషనరు విజ్ఞప్తి చేస్తున్నారు. బస్తీలో ఇంటింటికి వెళ్లి వివరాలను నమోదు చేయాలనీ కోరారు. లేనిచో అర్హులైన వారు ప్రభుత్వ నుంచి లబ్ది పొందకుండా నష్టపోతారని తెలియజేశారు. దీంతో పాటుగా రానున్న జీహెచ్ఎంసీ ఎన్నికల్లో మున్సిఫల్ డివిజన్ల విభజన, రిజర్వేషన్లు సైతం తారుమారు అయ్యే ప్రమాదం ఉందన్నారు. జనాభా దామాషా ప్రకారం అధిక సంఖ్యలో ఉన్న వారు అధికారంలోకి రాకుండా పోయే అవకాశం ఉందన్నారు. గతంలో నిర్వహించిన సర్వేలో జరిగిన తప్పులను ఈ సర్వేద్వారా సరిచేయాలనీ అన్నారు. లెక్కలు పక్కాగా తేల్చాలన్నారు. ఈ సమావేశంలో సంఘం నాయకులున్నారు.



# విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారిన వేళ

**తెలంగాణ వీణ, చేగుంట**

మెదక్ జిల్లా చేగుంట మండలం అనంతసాగర్ ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఫర్జానా మేడం ఆధ్వర్యంలోఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి ఉదయం తరగతులు బోధిస్తూ పాఠశాల నిర్వహణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో విద్యార్థులు చాలా ఉత్సాహంగా పాల్గొని,డి ఈ ఓ గా మహేందర్,ఎం ఈ ఓ గా శివప్రసాద్, హెచ్ ఎం గా విష్ణు వర్ధన్, ఉపాధ్యాయులుగా వైష్ణవి, భవాని, మేనక,నందిని, శ్రావ్య,శృతి, ప్రవీణ్ , అఖిల్,వంశి,మధు, అవినాష్ ,లు బాధ్యతలు నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సత్యనారాయణ , బాల పోచయ్య ,జ్యోతి, రాఘవేంద్ర ప్రసాద్ ,రంజిత్ పాల్గొన్నారు.




# ఎఫ్ఎల్లో ఎర్రకుంట చెరువును పునరుద్ధరిస్తాము- తహసీల్దార్,

**తెలంగాణ వీణ/తార్నాక:**


తార్నాక ఎర్రకుంట చెరువు ఎఫ్ఎల్ పరిరక్షణకు అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటామని మారెడుపల్లి తహసీల్దార్ భీమయ్య గౌడ్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఇరిగేషన్ అధికారులతో కలిసి తార్నాక ఎర్రకుంట చెరువును సందర్శించారు. తూము, చెరువు భూములను పరిశీలించారు. ఎఫ్ఎల్ వాటర్ బాడి చెరువు నిర్మాణంపై ఇరిగేషన్ అధికారులతో చర్చించారు. ప్రభుత్వం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వీలైనంత తొందరగా అన్ని విభాగాల అధికారుల సమన్వయంతో ఎఫ్ఎల్ నిర్ధారణ చేసి ఎర్రకుంట చెరువును పునరుద్ధరిస్తామన్నారు. చెరువు భూముల్లో ఏలాంటి ఆక్రమణలు చేపట్టవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డీఈఈ శుక్లజా, ఏఈ సతీష్, అశోక్ తదితరులున్నారు.


**చెరువు భూముల్లో వెలసిన హోర్డింగ్పై స్థానికుల ఫిర్యాదు.**

ఎర్రకుంట చెరువు భూముల్లో గత కొంత కాలంగా అక్రమంగా చేపడుతున్న అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని గొలుసుకట్టు చెరువుల పరిరక్షణ సంఘం అధ్యక్షులు కొమ్మగల్ల వెంకటేష్, మధు తదితరులు అధికారులను ప్రశ్నించారు. దాదాపు వెయ్యి కుటుంబాలు నివసించేలా బహుళ అంతస్తు నిర్మాణానికి చెరువు భూముల్లో నుంచే రోడ్డును వాడుకుంటున్నారని తెలియజేశారు. దీని గుండా నిత్యం భారీ వాహనాలు వెళుతూ స్థానికులకు ఇబ్బందిగా మారిందన్నారు. తాజాగా దీనికి సంబంధించి ఇటీవల చెరువు భూమిలోనే సదరు బిల్డర్ ప్రచారం కోసం ప్లాట్స్ బుకింగ్ పేరుతో ఓ హోర్డింగ్ను సైతం ఏర్పాటు చేశారని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఒక వైపు చెరువు భూమలును ఎఫ్ఎల్, బఫర్ జోన్లను ఆక్రమించి నిర్మాణాలు చేస్తున్నా



అధికారులు ఎందుకు వాటిని నిలువరించడం లేదని నిలదీసారు. దీనిపై వెంటనే అధికారులు స్పందించకుంటే హైడ్రాలో ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. దీనిపై స్పందించిన అధికారులు రికార్డులను పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.









# అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా

అమ్మ భాష కమ్మనైన భాష
జగమునందు ఎన్ని భాషలున్న
అమ్మ భాషనే మిన్న
చిన్నారుల చిరునవ్వుల
కమ్మనైన తేనె రుచుల
పెదాల సవ్వడిలో అందమైన భాష
అమ్మ భాషనే
పద ప్రయోగంలో వాఖ్య నిర్మాణంలో
అలుపెరగని కూర్పుపదవిన్యాస నాట్య
మయూరి అమ్మ భాషనే
విశ్వనరులు మెచ్చిన భాష
తెలుగు నుడికారపు అక్షర మెరుపులో
ఓ లాలిత్యం దాగివుంటుంది
అందమైన భావ ప్రకటనకు అమ్మ
భాషను మిచ్చిన భాష ఉన్నదా
పరభాషలు ఎన్ని ఉన్నా
మొదటి స్థానం అమ్మ భాషధే
కమ్మనైన జుంటి తేనె వంటి తెలుగు
భాష
రాజులు రా రాజులు మెచ్చి
దేశభాషలందు తెలుగులెస్సని
ఎలుగెత్తి చాటిన
శ్రీకృష్ణదేవరాయలుఘనకీర్తిలా
మన తెలుగు భాష ను బతకనిద్దాం
ముందు తరాలకు తెలుగు భాష
గొప్పదనం వారసత్వంగా అందిద్దాం
అందుకే అందరం అమ్మ భాషను
బతుకునిద్దాం
జయహొ మాతృ భాష జయహొ!!.

**తులసి వెంకట రమణా చార్యులు**

# ఏబీవీపీ ఆధ్వర్యంలో చలో ఉస్మానియా యూనివర్సిటీ.

**తెలంగాణ వీణ/ఓయూ:**



ఆశాస్త్రీయంగా పెంచిన పరీక్ష ఫీజులను నిరసిస్తూ ఈ నెల 24 వ తేదిన ఏబీవీపీ ఆధ్వర్యంలో చలో ఉస్మానియా యూనివర్సిటీ కీ పిలుపునిచ్చారు . ఏబీవీపీ హైదరాబాద్ సిటీ సెక్రెటరీ పృథ్వీతేజ మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని పరీక్ష ఫీజులను విచ్చలవిడిగా పెంచి పేద , మధ్యతరగతి విద్యార్థుల దగ్గర ముక్కిపిండి వసూలు చేయడాన్ని ఖండించారు . ప్రైవేటు యూనివర్సిటీలను తలదన్నేలాగా ప్రభుత్వ యూనివర్సిటీలో పరీక్ష ఫీజులు ఇలా ఉండడం సిగ్గుచేటు అన్నారు .రాష్ట్రంలో ఏ యూనివర్సిటీలో లేనంతగా పరీక్ష ఫీజులు వందేళ్ళ చరిత్ర గల ఉస్మానియా యూనివర్సిటీలో ఉండటం విడ్డూరకరం అని అన్నారు . యూనివర్సిటీ యొక్క వైఖరి వల్ల లక్షలాది మంది విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారాని వారి పక్షాన ఎబివిపి పోరాడుతుందని అన్నారు.



తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..

హైదరాబాద్

## మండల కొమ్ము తిరుపతి ఆధ్వర్యంలో..

# ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశం..

### ముఖ్య అతిథిగా హాజరైన మాదిగ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఈసురుపాటి బ్రహ్మయ్య మాదిగ

**తెలంగాణ వీణ/హైదరాబాద్:**

ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఉప్పల్ లో నిర్వహించారు.మండల కొమ్ము తిరుపతి ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఈసురుపాటి బ్రహ్మయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు బ్రహ్మయ్య మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాదిగల పట్ల చూపించిన ఔన్నత్యానికి మాదిగలు చిరకాలం రుణపడి ఉంటారు.తెలంగాణ అమరవీరులకు రాష్ట్ర ప్రభుత్వ%శీ% అండగా నిలబడింది అదేవిధంగా ఎమ్మార్పీఎస్ పోరాట ఉద్యమంలో పోరాడిన అమరవీరుల కుటుంబాలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. స్మారక స్తూపం ఏర్పాటుకు స్థలం కేటాయించాలని అదేవిధంగా ఎమ్మార్పీఎస్ నాయకులపై కేసులు ఎత్తివేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.వచ్చే అసెంబ్లీ లో ఎస్సీ వర్గీకరణ కు చట్టబద్ధత కల్పిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.








# అలెగ్జాండర్ కు ఓయూ డాక్టరేట్

**తెలంగాణ వీణ, హైదరాబాద్...**

ఉస్మానియా యూనివర్సిటీ ఇంగ్లీష్ విభాగంలో పాల శ్రీనివాస్ అలియాస్ అలెగ్జాండర్ డాక్టరేట్ సాధించారు. ప్రొఫెసర్ మురళీకృష్ణ పర్యవేక్షణలో "యూజ్ ఆఫ్ డిజిటల్ రిసోర్సెస్ ఫర్ రీఎన్ఫోర్సింగ్ ది ఇంగ్లీష్ కమ్యూనికేషన్స్ స్కిల్స్ ఆఫ్ లెర్నర్స్ ఎట్ ద టెర్షరీ లెవెల్" అనే అంశంపై పరిశోధన పూర్తి చేసి అలెగ్జాండర్ సమర్పించిన పరిశోధనా గ్రంధాన్ని పరిశీలించిన ఓయు ఎగ్జామినేషన్ బ్రాంచ్ అధికారులు ఆయనకు పీహెచ్డీ పట్టాను ప్రదానం చేస్తున్నట్లు ఒక ప్రకటన విడుదల చేశారు. విద్యార్థి దశలో టిఆర్ఎస్వి, ఎంఎస్ఎఫ్ లలో క్రియాశీలకంగా పని చేసిన ఆయన ప్రత్యేక తెలంగాణ ఉద్యమం తో పాటు ఆత్మగౌరవ ఉద్యమాల్లో కీలకంగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు అధ్యాపకులు, అధికారులు, విద్యార్థి నాయకులు, పరిశోధక విద్యార్థులు అభినందించారు.



## అన్‌పేడ్ ప్రాపర్టీ ట్యాక్స్ కారణంగా హైదరాబాద్‌లోని తాజ్ బంజారా హోటల్ స్వాధీనం

**తెలంగాణ వీణ న్యూస్ హైదరాబాద్ బ్యూరో**

హైదరాబాద్‌లోని బంజారా హిల్స్‌లో ఉన్న ప్రముఖ ఐదు నక్షత్రాల హోటల్ తాజ్ బంజారా ప్రాపర్టీ ట్యాక్స్ బాకీలు చెల్లించకపోవడంతో అధికారులు స్వాధీనం చేసుకున్నారు. గత రెండు సంవత్సరాలుగా రూ. 1.43 కోట్ల బకాయిలు పేరుకుపోయాయి.వివరాల ప్రకారం, అధికారుల నుంచి పలుమార్లు నోటీసులు అందుకున్నప్పటికీ, హోటల్ మేనేజ్‌మెంట్ బకాయిలను క్లియర్ చేయకపోవడంతో హోటల్‌ను స్వాధీనం చేసుకునే చర్య తీసుకున్నారు.హైదరాబాద్‌లో ప్రముఖ అతిథులను మరియు ప్రముఖ ఈవెంట్‌లను నిర్వహించే విలాసవంతమైన హోటల్ స్వాధీనం చేసుకోవడంతో ఈ ఘటన విశాల దృష్టిని ఆకర్షించింది.తదుపరి చర్యల గురించి ఇంకా స్పష్టత రాలేదు. హోటల్ యాజమాన్యం బకాయిలను క్లియర్ చేసి హోటల్‌ను తిరిగి పొందేందుకు చర్యలు తీసుకుంటుందా లేదా అనేది తెలియాల్సి ఉంది. ఈ వ్యవహారంపై మరిన్ని వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి.




# ప్రసన్న హరికృష్ణకు మద్దతు ప్రకటించిన ఓయూ జేఏసీ

**తెలంగాణ వీణ/ఓయూ:**

మెదక్ నిజామాబాద్ అదిలాబాద్ కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓయూ పూర్వ విద్యార్థి, తెలంగాణ ఉద్యమకారుడు, వందలాది కాంపిటీటివ్ ఎగ్జామ్స్ పుస్తకాలు రచించి వేలాది మంది నిరుద్యోగులను పట్టభద్రులను ఉద్యోగులుగా తీర్చిదిద్దిన మేధావి,తన 19 సంవత్సరాల అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగ సర్విస్ ను వదులుకొని పట్టభద్రుల ఉద్యోగుల నిరుద్యోగుల గొంతుకగా నిలబడిన బహుజన బిడ్డ ప్రసన్న హరికృష్ణ ను భారీ మెజారిటీతో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చిన ఓయూ జేఏసీ రాష్ట్ర నాయకులు కోదూరు రఘు, ఈ సందర్భంగా మాట్లాడుతూ రెండు జాతీయ పార్టీలు ఒకే అగ్రవర్ణ ఆధిపత్య కులానికి టికెట్లు కేటాయించి, 90% జనాభా ఉన్న బిసి ఎస్సి ఎస్టి మైనార్టీ వర్గాలను విస్మరించాయి,రెండు జాతీయ పార్టీలు మద్దతిచ్చిన అభ్యర్థులు కార్పొరేట్ వ్యాపారాలతో ప్రైవేట్ విద్యాసంస్థలను ఏర్పాటు పేద వర్గాలను ముక్కు పిండి వసూలు చేసిన ఫీజులతో వేల కోట్లు సంపాదించి రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా ఉన్నతంగా బలంగా ఉన్నారు కానీ ప్రసన్న హరికృష్ణ,ఒక పేదింటి బహుజన బిడ్డ కేవలం చదువుకొని జ్ఞానంతో వందలాది పుస్తకాలు రాసి వేలాదిమంది నిరుద్యోగులు ఉద్యోగాలు సాధించేలా చేసిన ప్రసన్న హరికృష్ణ మనలో ఒకడు,ఇప్పుడు జరుగుతున్న పట్టభద్రుల ఎన్నికలు అగ్రవర్ణాలకు బహుజనులకు మధ్య పోటీ కచ్చితంగా బహుజన మేధావులు పట్టభద్రులు నిరుద్యోగులు సీరియల్ నంబర్ మూడులో గల ప్రసన్న హరికృష్ణకు మొదటి ప్రాధాన్యత ఓటు(1) వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని మెదక్ నిజామాబాద్ అదిలాబాద్ కరీంనగర్ పట్టభద్రులను ఉద్యోగులను నిరుద్యోగులను విజ్ఞప్తి చేస్తున్నాం ఈ కార్యక్రమంలో ఓయూ జేఏసీ నాయకులు,ఎల్చల వంశీకృష్ణ, అవినాష్ ,శ్రవణ్,సాయి,చరణ్, తదితరులు పాల్గొన్నారు






## ఎమ్మెల్సీ ఎన్నికలు...

### సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ఇన్చార్జిలతో జూమ్ సమావేశం

**తెలంగాణ వీణ న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో పాటు నియోజకవర్గాల ఇన్చార్జీలతో జూమ్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి పాల్గొని, సన్నాహక సమావేశాలు ఏర్పాటు చేసి కాంగ్రెస్ పట్టభద్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తానని తెలిపారు.




## తెలంగాణలో 8 ఏళ్ల బాలికపై లైంగిక దాడి

### ఒక నిందితుడు స్థానికుల చేతికి చిక్కి, మరొకరు పరారీ

**తెలంగాణ వీణ న్యూస్ సంగారెడ్డి**

తెలంగాణ రాష్ట్రం సంగారెడ్డి జిల్లా, ఫసల్‌వాడి గ్రామం వద్ద గురువారం సాయంత్రం ఓ 8 ఏళ్ల బాలికపై ఇద్దరు వ్యక్తులు లైంగిక దాడికి పాల్పడ్డారు. బాలిక తీవ్ర గాయాలు, రక్తస్రావం చెందడంతో వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించారు.స్థానికులు స్పందన %-% ఒక నిందితుడు పట్టుబడి, మరొకరు పరార్వివరాల ప్రకారం, మద్యం మత్తులో ఉన్న ఇద్దరు వ్యక్తులు, ఇంటి ముందు ఆడుకుంటున్న బాలికను మోసగించి ఒంటరి ప్రదేశానికి తీసుకెళ్లారు. అక్కడ పొదల వెనుక లైంగిక దాడికి పాల్పడ్డారు.బాలిక అరుపులు విని పించడంతో, సమీపంలోని స్థానికులు అప్రమత్తమై ఘటన స్థలానికి చేరుకున్నారు. వారు ఒక నిందితుడిని పట్టుకుని చితకబాదారు, అయితే ఇతర నిందితుడు తప్పించుకోగలిగాడు.పోలీసుల దర్యాప్తు కొనసాగుతోందిపోలీసులు సమగ్ర దర్యాప్తును ప్రారంభించారు, అధికారిక ప్రకటన ఇంకా వెలువడలేదు. తప్పించుకున్న నిందితుడిని గుర్తించి పట్టుకునే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి.



## కాంగ్రెస్ నరేందర్ రెడ్డి అనుకొని ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలి

**తెలంగాణ వీణ న్యూస్ ముస్తాబాద్**

తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అద్భుతంగా ప్రజా పాలన కొనసాగుతుందని కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి అన్నారు. కరీంనగర్ ఇందిరా భవన్ లో ముఖ్య కార్యకర్తల సన్నాక సమావేశానికి మంత్రి వర్ధిల్లాలి శ్రీధర్ బాబు విచ్చేసిన సందర్భంగా, అభ్యర్థి నరేందర్ రెడ్డి మాట్లాడారు. ఎమ్మెల్సీగా పోటీ చేసే తన ప్రత్యర్థులు రాజకీయంగా ఎదుర్కొనలేక కోట్లు ఖర్చు పెడుతూ సోషల్ మీడియాలో తనపై దుష్ప్రచారం చేస్తున్నారని, ఈ నెల 27న జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ శ్రేణులంతా తన విజయానికి కృషి చేయాలని పేర్కొన్నారు.. తనను అల్ఫోర్స్ నరేందర్ రెడ్డిగా చూడవద్దని... కాంగ్రెస్ నరేందర్ రెడ్డి అనుకొని ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏడాదిలోనే 55వేల ఉద్యోగాలను భర్తీ చేసిందని గుర్తు చేశారు. గత ఐదు రోజుల క్రితం 2008 డీఎస్సీ కి సంబంధించిన 1400 ఉద్యోగాలను ఎలాంటి హంగు ఆర్భాటాలు లేకుండా ప్రకటించిందని స్పష్టం చేశారు.

